# శిథిల శిల్పాలు

అల్లం శేషగిరిరావు



బ్రిటిష్ సామ్రాజ్యవు హయాం మంచి ఉచ్ఛదశలో వుంది. సంస్థానాధీశులు సెక్స్, స్పోర్ట్సుల్లో మునిగి తేలుతున్న రోజులు. పెద్దవులి వేటకి వేలకి వేలు ఖర్చయినా లెక్కచెయ్యకుండా రోజుల తరబడి అడవుల్లో కేంవులు వేసి 'మృగయావినోదం'లోని రాయల్ థ్రిల్‌ని అనుభవించడం ఆనాటి రాచరికవు ఆనవాయితీ.

రామావురం ఎస్టేటుకి వైస్రాయిగారు వులివేటకి వస్తున్నట్లు జమీందారు రఘుపతి గారికి వర్తమానం అందింది.

వైస్రాయా, మరొకరా?– వెంటనే హాలెండ్– హాలెండ్ కంపెనీకి వుర మాయించి వైస్రాయిగారి బరువుకి, ఎత్తుకి తగ్గట్టుగా వులివేటకి తగిన తుపాకీని తయారుచేయించి తెప్పించారు.

వైస్రాయిగారు దిగేరు. అంగరక్షకులు, కార్లు; మందీ మార్బలం, గుర్రాలు, వేటకుక్కల అరువులు! ఒకటేమిటి ఎక్కడ చూసినా 'మృగయా వినోద' కోలాహలం.

ఆ రాత్రి రఘువతి గారి ప్రయివేటు ఫారెస్టులో వైస్రాయిగారు ప్రత్యేకంగా దిగుమతి చేయబడిన తుపాకీతో ఒకే ఒక దెబ్బతో పెద్దవులిని కిక్కురు మనకుండా కాల్చేశారు. ఆ వులిని చెప్పిన టైముకి, అనుకున్న జాగాకి, వైస్రాయిగారున్న మంచె దగ్గరకు తంచనుగా తోలుకొచ్చేరు. వైస్రాయా, మరొకరా! తపేల్మని పిట్టని పేల్చినట్టు పేల్చేశారు.

రఘువతిగారి షికారీ నిర్వహణాదక్షతని తెగమెచ్చుకుంటూ వైస్రాయిగారు

'రావుబహద్దూర్' అని బిరుదునిచ్చారు.

తుపాకీ మీద వైస్రాయి గారి పేరు, వులిని వేటాడిన తేదీ మొ
వివరాలు సంక్షిప్తంగా బంగారంతో చెక్కించి ఆ తుపాకీని జీవిత
ప్రాణప్రదంగా చూసుకుంటూ ఒక రోజు రఘువతి గారు కాలంచే

రఘువతి గారి కుమారుడు నరేంద్రవర్మ తండ్రిగారి తుపాకీతో
చాలా వులుల్ని వేటాడి సంస్థానం పేరు నిలబెట్టడమే కాకుండా, ఒ
ఎస్టేట్ తగాదాలో అరడజను మంది తిరుగుబాటు దారుల్ని వెం
వేటాడి వైస్రాయిగారి తుపాకీతో కాల్చి హతమార్చేశారు. ఆనాటి కో
ఆ చర్య– ఆస్తి రక్షణ, ఆత్మ సంరక్షణ కోసం అలా జనాన్ని చం
న్యాయసమ్మతమేనని తీర్పు ఇచ్చేయి.

అప్పట్నించీ నరేంద్రవర్మగారంటే ఆ సంస్థానంలో అందరికీ
తగువుకి దిగితే తుపాకీ చూపించేవారు. అతనూ చనిపోయారు...

తరువాత బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించింది. సంస్థానాలూ, సం
ధీశులు పోయారు.

పోయింది పోగా మిగిలిన రామావురం ఎస్టేటుకి రాజారావు
డయ్యేడు. తరతరాలుగా వస్తున్న తుపాకీని మాత్రం ఆలనాటి
చిహ్నంగా తాతలు చంపిన వులి తలల మీద అందంగా అమర్చార

రాజారావుకి కూడా వేటంటే సరదా. స్నేహితుల్తో తరచూ వేటకి
టాడు. వెంట వైస్రాయిగారు వాడిన తుపాకీ వుంటుంది. మరో

ుట్టుకోడం అతని డిగ్నిటీకి లోపంగా భావించేవారు. రాజవంశస్థులు ద్దపులిని మాత్రమే వేటాడాలి అనే గట్టి అభిజాత్యం కలవాడు. దేశం ుత్తం మీద పెద్దపులుల సంఖ్య క్షీణించడంతో రామాపురం ఫారెస్టులో క్క పులికూడా మిగలకుండా పోయింది. అందుచేత రాజారావు టకి పులులు కరువయ్యాయి. స్నేహితులతో వేటకు వెళ్ళినప్పుడు మిగతా ంతువులు కనపడితే ఆ ఛాన్సుని వారికే వదిలేసేవాడు. స్నేహితుల చేత ూడించి ఆనందిస్తుండేవాడు. 'రాజా! ఒక్కసారి మీరు మీ తుపాకీతో ిబిషన్ షాట్ కొడితే చూడాలని వుంది' అని స్నేహితులు ప్రాధేయపడితే ', థాంక్స్! బలవంతం చేయకండి. మా తాత ముత్తాతలు పులివేటలో ః వేటగాళ్ళు. నన్ను జింకల్ని, దుప్పుల్ని కొట్టమంటారా?' అని సగౌరవంగా ప్తజెప్పేవాడు. 'ఈ జన్మకింతే! ఈ తుపాకీని పేల్చే అదృష్టం మరి నాకు ు' అని నిట్టూరుస్తున్నప్పుడు అతని ముఖం మీద విషాదఛాయలు ాఛాయగా కనిపించేవి.

ఒకరోజు అనుకోకుండా ఆకస్మాత్తుగా తన తుపాకీని పేల్చే అవకాశం ించింది.

బంగళా గేటు ముందు రైతులు, వ్యవసాయ కూలీలు గుంపుగా చేరి ల చేస్తున్నారు. రాజారావుని బైటకి రమ్మంటున్నారు. పేదరైతులకు ంచిన బంజరుభూముల్నీ దేముడి మాన్యాల్నీ ఆక్రమించుకోడానికి ప్రయ ంచేస్తున్న రాజారావుని ప్రతిఘటించడానికి వందల సంఖ్యలో రైతులు మిగూడేరు. ఏవేవో నినాదాలు చేస్తున్నారు.

రాజారావుకి తండ్రి జ్ఞాపకం వచ్చేడు. తనూ ఒక పదిమందిని ల్చేద్దామనుకున్నాడు.

ఒక అంగలో వెళ్ళి పులితలల మీద తుపాకీని అందుకున్నాడు.

ఒద్దు బాబూ, ఈ దురితం తగదు. రోజులు మనవి కావు' అని నౌకరు జారావు చేతిలో తుపాకీని బలవంతంగా లాక్కున్నాడు. బయట ంపులు మూశాడు.

రాజారావు బోనులో ఇరుక్కున్న సింహంలా పిచ్చెత్తినట్టు పచార్లు స్తున్నాడు. జుత్తు పీక్కున్నాడు. తుపాకీని చేతుల్లోకి తీసుకుని వలవల ఏడు. 'నా వంటి చవట చేతిలో ఉండదగిన దానవు కాదు. మా డిగారే ఉంటే ఈ పాటికి రక్తం ఏరులైపారేది.'

యట జనం గోల.

టు తోసుకొస్తున్నారు.

రాజారావు మరి ఉండలేకపోయాడు. పట్టరాని కోపంతో నౌకర్ని చెయ్యకుండా ప్రక్కకునెట్టి తుపాకీ తీసుకుని గభాలున తలుపులు ుకుని బయటకు వచ్చేడు.

నంగోల 'అన్యాయం, అక్రమం!' అరుపులతో గింగుర్లెత్తిపోతోంది.

డుగు ముందుకు పడిందా పిట్టల్లా రాలిపోతారు. నా చేతిలో టుందో తెలుసుగా! కొన్ని సంవత్సరాల క్రితం దీనితో ఆరడజను ని హరీమనిపించేరు మా నాన్నగారు. నన్ను రెచ్చగొట్టొద్దు'

లుస్తావా- కాల్చు' అని ముందుకొచ్చేడొకడు.

వ్వేకాదు చాలామంది రాలిపోతారు. జాగ్రత్త. అసలు మీకు సిందేమిటి?'

ాకు పంచిన బంజర్లని, దేవుడు భూముల్ని అక్రమంగా ఆక్రమించు ున్నారు. ఇదన్యాయం'

గండి, మీలో ఏ ఒక్కరో లోపలికి రండి, దాన్ని గురించి ఆలోచిద్దాం. సరంగా రాద్ధాంతం చేస్తూ రక్తపాతం చెయ్యకండి'

ందున్న వ్యక్తి వచ్చి నిలబడ్డాడు. 'నేను వస్తాను పదండి' అన్నాడు ికి వెళ్ళబోతూ.

ద్దు చంపేస్తారు. లోపలికి వెళ్ళద్దు. అందరం వస్తాం'

భయం మీకు అనవసరం. రాజకుటుంబంలో పుట్టినవాణ్ణి. అసహా చంపడం మా వంశంలో లేదు. మీకు అభయం ఇస్తున్నాను' అని రాజసం ఉట్టిపడుతున్నట్లు హుందాగా గదిలోకి వెళ్ళేడు. వెంటే వెళ్ళాడు రైతు కూడా.

'కూర్చో'మని ఎదురుగుండా కుర్చీ చూపించాడు.

రైతు అనుమానంగా చూస్తూ నిలబడే ఉన్నాడు.

'ఫరవాలేదు, కూర్చో' అని గంభీరంగా ఆజ్ఞాపించాడు.

రైతు కుర్చీలో కూర్చున్నాడు. ఇవతల వైపు రాజారావు కూర్చున్నాడు. వాళ్ళిద్దరి మధ్య తుపాకీ బల్లమీద ఉంది.

'ఇప్పుడు చెప్పు, ఏమిటి కావాలి? ఎందుకీ గోల?'

'మాకు పంచిన బంజరు భూముల్ని కలిపేసుకుంటున్నారు మీ జనం. కాదంటుంటే కలబడుతున్నారు'

'ప్చ్. దీనికోసమా ఇంత రాద్ధాంతం? బంజరుభూముల్నీ, సాక్షాత్తూ మా తాతలు ప్రతిష్ఠించిన దేముడు భూముల్నీ మేం కలిపేసుకుంటామటయ్యా? ఒకప్పుడు ఈ ఎస్టేటంతా మాది కాదూ! దీనిలో ప్రతీ గడ్డిపోచా మాది! మీకు వదిలేయలేదూ? ప్రజాసేవకి అంకితమైన మా కుటుంబం మీ అరముక్కా చెక్కా కలుపుకుంటుందా? ఒకవేళ అలా జరిగి ఉంటే అది మా వాళ్ళ పొరపాటు. మీది మీరు తీసుకోండి. సరా?- లేక నన్ను చంపితే గాని మీకు తృప్తిలేదా- అదీ చెప్పండి. నా కంఠంలో ప్రాణం ఉండగా ఈ తుపాకీతో మిమ్మల్ని కాల్చి కాల్చి తరువాత నేలకొరిగిపోతాను. అరగంట వ్యవధి ఇచ్చేను, ఆలోచించుకుని మీ నిర్ణయం చెప్పండి. ఇక నువ్వు వెళ్ళచ్చు'

'అదేంటి బాబూ, ఉత్తి పుణ్యానికి మిమ్మల్నెందుకు చంపుతాం? మా కష్టాల్ని చెప్పుకుందామని వచ్చేంగాని చంపడానికి కాదే! ధర్మప్రభువులు మీరు హామీ ఇచ్చారు కదా. వెళ్ళిపోతాం' అంటూ బయటకు వస్తూ 'రాజారావు బాబుకీ జై!' 'రాజారావు బాబుకీ జై!' అని దిక్కులు దద్దరిల్లేలా అరిచాడు.

జనంలో జయ జయ ధ్వానాలు హోరెత్తిపోతున్నాయి.

రాజారావు రైఫిల్ పట్టుకున్న గౌతమబుద్ధుడిలా ప్రశాంత వదనంతో తుపాకీతో బయటకు వచ్చి అందరూ నమస్కరిస్తుండగా చిరునవ్వుతో ప్రతి నమస్కారం చేసి లోపలికి వెళ్ళిపోయేడు.

తుపాకీని గోడకి తగిలించాడు.

జనం వెళ్ళిపోతున్నారు.

ఆకస్మాత్తుగా రాజారావు ఇంత మంచి నిర్ణయం తీసుకున్నందుకు అర్థంకాక రాజారావు నౌఖరు తికమకపడిపోతున్నాడు.

రాజారావు సాలోచనగా సోఫాలో వాలి గదంతా కలయజూస్తున్నాడు.

తాత తండ్రుల తైలవర్ణ చిత్రాలమీద సాలీళ్ళు తిరుగుతున్నాయి. నిరుపయోగంగా వ్రేలాడుతున్న గాజు దీపాల గుత్తుల్లో కొడిగట్టిన క్రొవ్వొత్తుల అవశేషాలు మసగ్గా కనిపిస్తున్నాయి. మాసిపోయి చివికిపోతున్న పులిచర్మాలు, ముడతలు దేరుతూ జీర్ణావస్థలో గోడలికి వేలాడుతున్న పెద్దపులుల తలలు గత వైభవాన్ని వెక్కిరిస్తున్నాయి.

రాజారావు కిటికీలోంచి బైటకి చూశాడు.

దూరంగా పొలాల్లో దివాణం గుర్రం పచ్చగడ్డి కోసం వెతుక్కొంటోంది.

గోడకి వేలాడుతున్న తుపాకీని మరొక్కసారి చూశాడు. వైస్రాయిగారు వాడిన తుపాకీ.

కిటికీలోంచి నీరెండ పడి సువర్ణాక్షరాలతో వగీషీలు చెక్కిన తుపాకి తళతళమెరుస్తోంది.

ఒకనాడు ఎన్నో పులుల్ని, ఎందరో మనుష్యుల్ని హతమార్చి తరతరాల వైభవాన్ని నిలబెట్టిన తుపాకి.

ఆ తుపాకీని చూస్తూ బరువెక్కిన హృదయంతో కళ్ళుమూసుకున్నాడు.

అసలు విషయం ఒక్క రాజారావుకే తెలుసును!

ఆ తుపాకీ పేలదు.